క్లుప్తంగా

సాగునీరు అందించాలని వినతి


రైతులతో మాట్లాడుతున్న జేసీ కేతన్ గార్గ్

బొమ్మనహాళ్: తుంగభద్ర నుంచి హెచ్చెల్సీకి వచ్చే సాగునీరు ఈనెల 18న బంద్ అయితే మిరప, వరి పంటలు చేతికందవని కుర్లపల్లి గ్రామ రైతులు జేసీ కేతన్‌గార్గ్‌కు విన్నవించారు. మంగళవారం జేసీ మండలంలోని కుర్లపల్లి సమీపంలోని పంట పొలాలను పరిశీలించారు. అక్కడి రైతులతో మాట్లాడారు. చిరుధాన్యాల సాగు విస్తీర్ణం రెండింతలు పెంచాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో చిరుధాన్యాలను సేకరించడం చేయాలన్నారు. రాగి, కొర్ర, సజ్జ జొన్న లాంటి చిరుధాన్యాలకు సంబంధించి మద్దతు ధర కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఈఓ గోపాల్, సర్వేయర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ల వితరణ


కంప్యూటర్లను అందిస్తున్న దృశ్యం

కుందుర్పి: కదరంపల్లి ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రాజశేఖర్‌రెడ్డి రూ.80వేలు విలువ చేసే 2 కంప్యూటర్లను అందజేశారు. తన తండ్రి గంగిరెడ్డి జ్ఞాపకార్థం కంప్యూటర్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బీకే మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్ జగన్, పాఠశాల కమిటీ అధ్యక్షుడు అంజినరెడ్డి, హెచ్‌ఎం శివలింగప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేటీఎస్ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్


ఆడిట్ అధికారులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రఘురామమూర్తి

రాయదుర్గం రూరల్: మండల పరిధిలో ఉన్న కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్ మంగళవారం నిర్వహించారు. మంగళవారం అడ్వైజర్స్‌గా వచ్చిన ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకులు రాజేష్, కృష్ణవేణి కళాశాలలోని సౌకర్యాలు పరిశీలించారు. విద్యాబోధనకు సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ చాంబర్‌లో సమావేశమై కళాశాలలోని బోధనా పరమైన అంశాలపై ఆరా తీశారు.

గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘంలో జూనియర్ అసిస్టెంట్ వీరేష్‌బాబు (58) గుండెపోటుతో మంగళవారంమృతి చెందారు. నాలుగురోజుల క్రితం గుండెనొప్పితో అనంతపురంలో చికిత్స పొందాడు. మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, మేనేజర్ ప్రసాద్, మున్సిపాలిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కిశోర్, మహబూబ్‌బాషా, మున్సిపల్ సిబ్బంది సంతాపం తెలియజేశారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక


జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు, పీడీలు

ఉరవకొండ: స్థానిక ఎస్‌కే ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎంలు వీరన్న, బాషా తెలిపారు. అండర్-14 స్కేటింగ్‌లో విజేతగా నిలిచి జాతీయస్థాయికు మహ్మద్ ఆసీఫ్, బాస్కెట్‌బాల్ అండర్-14 విభాగంలో నవకిరణ్ ఎంపికై నట్లు చెప్పారు. టేబుల్ టెన్నిస్‌లో మౌనిక ఎంపికైనట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీలకు రాజు, మురళీ, ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు అశోక్ అనే విద్యార్థి ఎంపికయ్యాడన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

విడపనకల్లు: మండల పరిధిలోని గడేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం సాయికుమారి తెలిపారు. అండర్-17 విభాగంలో ముగ్గురు, అండర్-14 విభాగంలో ఇద్దరు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కరణం పుష్పావతి విద్యార్థులను అభినందించారు.

పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


స్వీట్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, కాపు భారతి


ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మిత, సీడీపీఓ లక్ష్మీప్రసన్న

రాయదుర్గంటౌన్: విద్యార్థుల మేనమామ, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలతో పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు పడినట్లు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని విద్యార్థులతో కలిసి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి కాపు భారతి భారతి హాజరై ఘనంగా నిర్వహించారు. విప్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాల్లో రాణించి ఉత్తమంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పాఠశాల హెచ్‌ఎం జయప్రదం, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నత చదువులు చదవాలి

కళ్యాణదుర్గం: బాలికలు ఉన్నత చదువులు చదవాలని ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మిత అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న, ఎంఈఓ విజయకుమారి, నార్తు పాఠశాల పీడీ కిరణ్ చౌదరి, కేసీజీహెచ్ పీఈటీ కుళ్లాయిస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుందుర్పి: బాలల హక్కుల పరిరక్షణ సమష్టిగా కృషి చేద్దామని ఆర్‌డీటీ బాల్యవివాహాల నియంత్రణ జిల్లా కోఆర్డినేటర్ ఆదినారాయణ, సీడీపీఓ వనజా అక్కమ్మ తదితరులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీటీ కళ్యాణ మంటపం వద్ద బాలల హక్కుల వారోత్సవం నిర్వహించారు. ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, ఎంఈఓ తిప్పేస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: ఉరవకొండ గ్రంథాలయశాఖలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల విద్యాశాఖ అధికారి-2 రమాదేవి, గ్రంథాలయ అధికారి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కూడేరు: మండల కేంద్రంలోని గ్రంథాలయంతో పాటు హైస్కూల్‌లో బాలల దినోత్సవం నిర్వహించారు. గ్రంథాయాధికారిణి రాధ, హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని శ్రీవివేకనందా స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రెడ్స్ సంస్థ ప్రతినిధి జయమ్మ విద్యార్థులకు బాల్య వివాహల నిర్మూలనపై అవగాహన కల్పించారు.

కణేకల్లు: పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని గ్రంథాలయ అధికారి వన్నూరుస్వామి తెలిపారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని స్థానిక ఎల్‌ఎం ఎయిడెడ్ పాఠశాలలో 56వ గ్రంథాల వారోత్సవాలు, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచు మోనాలిసా, గ్రంథాలయ అధికారిణి మునెమ్మ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. బొమ్మనహాళ్ ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి ఎంఈఓ మల్లికార్జున పూలమాల వేసి నివాళుల్పరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

విద్యతో ఉజ్వల భవిష్యత్

- ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గాకళ్యాణి

ఉరవకొండ: పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్ సొంతం అవుతుందని ఉరవకొండ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గాకళ్యాణి తెలిపారు. మంగళవారం జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉరవకొండలోని షిరిడి సాయిబాబా మందిరంలోని కళ్యాణ మండపంలో నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉరగాద్రి బాలల దినోత్సవం-2023 పోటీల్లో భాగంగా విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్‌తో పాటు అనంతపురం ఉప మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకట్ తాటికొండ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన 250 మంది విద్యార్థులకు బహుమతులు అందించారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

కళ్యాణదుర్గం: స్థానిక గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రంథాలయాధికారి శ్రీనివాసులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు ఏఎల్ఎన్ మూర్తి, లీలావతి, శ్యామల, బాలచందర్ పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎర్రిస్వామి, హైస్కూల్ హెచ్‌ఎం హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు రవికుమార్, పాఠకులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


దుద్దేకుంటలో గ్రామాభివృద్ధి సూచిక బోర్డును ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

బొమ్మనహాళ్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల నాయకుడని, ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరమని ప్రభుత్వ విప్ కాపురామంద్రారెడ్డి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం గోవిందవాడ గ్రామంలో నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు లోకేష్, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటాక్షిపతిరెడ్డి, సత్యన్న, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్ వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ (ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి) కార్యక్రమాన్ని పట్టణంలోని 5వ వార్డులో నిర్వహించారు. తొలుత 3వ సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ వివరాల బోర్డును వార్డు కౌన్సిలర్, వైస్‌చైర్మన్ వలిబాషాతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బొందనకల్లు (రాతిబావివంక)లో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

కూడేరు: సీఎం వైఎస్ జగన్ నాలుగున్నరేళ్లలో కూడేరు సచివాలయం-2 పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి రూ.22 కోట్లు ఖర్చు పెట్టారని జెడ్పీటీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని, ఎంపీపీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కడదరకుంటలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుబ్బమ్మ , వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, కోఆప్షన్ సభ్యుడు సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పారదర్శకంగా జరుగుతున్నాయని అవి మరింత వేగంగా కొనసాగాలంటే రాష్ట్రానికి మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ పార్వతమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ తెలిపారు. మంగళవారం ఉరవకొండ సచివాలయం-1 లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభం అయింది. సచివాలయం -1వద్దకు వెళ్లి సంక్షేమ లబ్ధి వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు.

విడపనకల్లు: రాష్ట్ర సంక్షేమ, అభివృద్ధి ప్రదాత అయిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ కరణం పుష్పావతి, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్ రెడ్డి, గాజుల చిన్న వెంకటేశులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాల్తూరు సచివాలయం-3 పరిధిలో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బ్రహ్మసముద్రం : జగనన్న తోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ చంద్రశేఖరరెడ్డి అన్నారు. మంగళవారం బొమ్మగానిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయంలో ఆయన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేశ్‌నాయక్ , సర్పంచ్ ఆదినారాయణరెడ్డి, నాయకులు రవికుమార్ , నాగేంద్ర, నరసింహులు, ఈఓఆర్డీ వెంకటనాయుడు ,ఏఓ నందకిశోర్, పంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు.


కంబదూరు: సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్ అన్నారు. మంగళవారం అండేపల్లిలోని సచివాలయం-3లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీఓ సుధాకర్‌రాజు, నాయకులు శ్రీరామరెడ్డి, రమేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: జంబుగుంపలలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సచివాలయ మండల కన్వీనర్ ఈ.రాము గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి పథకాల అమలును వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచ్ గంగాధర పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: ముదిగల్లు వార్డు సచివాలయం , పాలవాయి గ్రామ సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పాలవాయి సచివాలయం పరిధిలోనే ప్రజలకు రూ.16.05 కోట్లు, ముదిగల్లు సచివాలయ పరిధిలో రూ.82 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ అర్చన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు, ఈఓఆర్డీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


బొందనకల్లులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల గ్రామంలోని గ్రామ సచివాలయం-3లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో జరిగిన లబ్ధికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డును సర్పంచు నంచర్ల ఇందిరమ్మ, ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, ముద్దయ్య తదితరులు ఆవిష్కరించారు.


బొమ్మగానిపల్లిలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి

కణేకల్లు: కణేకల్లు-3 సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం మంగళవారం జరిగింది. సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును వైఎస్సార్‌సీపీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం రామనగర్ వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, పట్టణ కన్వీనర్ టీ కేశవరెడ్డి, మాజీ జెడ్పీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, కోఆప్షన్ సభ్యులు సర్మస్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: ములకలేడులో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ మండల కన్వీనర్ తిమ్మరాజు, స్థానిక సర్పంచ్ నాగరాజు సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. నాయకులు సంధ్యారాణి, నాగభూషణం, రామాంజనేయులు, శ్రీనివాసులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం: ప్రజలకు మేలు జరగాలంటే సీఎంగా జగనే కావాలని డీ హీరేహాళ్, గుమ్మఘట్ట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు వన్నూర్‌స్వామి, గౌని కాంతారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి అన్నారు. మంగళవారం డీ హీరేహాళ్ మండలం కల్యంలో స్థానిక సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ కల్యం సురేష్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ బాస్కర్‌బాబు, ఇతర సిబ్బందితో కలిసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గుమ్మఘట్ట మండలం బేలోడులో స్థానిక సర్పంచ్ కోట్ల ఉమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ పీఎస్ మహేష్, ఎంపీపీ భవాని, సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు తదితరులు పార్టీ జెండాను ఆవిష్కరించారు.


5వ వార్డులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు


ఉరవకొండ-1 వ సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

బొమ్మగుప్ప: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటకే అందిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దుద్దేకుంటలో సచివాలయం వద్ద ఈఓఆర్డీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ రత్నమ్మ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూ.21 కోట్ల గ్రామ అభివృద్ధి సూచిక బోర్డును మాజీ ఎమ్మెల్యే విశ్వతో పాటు వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామాంజినేయులు, ఎంపీపీ పెద్దన్న, నాయకులు త్రిలోకొరెడ్డితో కలసి ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ రాష్ట్రంలో 99 శాతం ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం మాయమాటలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తర్వాత గ్రామంలో రూ.14 లక్షలతో నిరిస్తున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సీపీ వీరన్న, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, బొమ్మగుప్ప, ఆవులెన్న సహకార సంఘాల అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, పార్టీ మండల ఉప కన్వీనర్లు దేవానాథ్‌రెడ్డి, కరుణాకర్, పార్టీ మండల జనరల్ సెక్రటరీ అశోక్, సర్పంచ్‌లు రుద్రానంద, రమేష్, ఎంపీటీసీ ప్రసాద్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ హనుమంతురాయుడు పాల్గొన్నారు.

పేదలకు వరం 'సీఎంఆర్‌ఎఫ్'


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: పేదలపాలిట ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్‌ఎఫ్) అని ఉరవకొండ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త , మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే విశ్వ నివాసంలో మంగళవారం నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నింబగల్లుకు చెందిన మురళికి 1.70 లక్షలు, ఉరవకొండ రంగా వీధికు చెందిన ఎర్రజోడు రామాంజినేయులు రూ.45 వేలు, రుషీంద్రకు రూ.36 వేలు, వజ్రకరూర్ మండలం కమలపాడుకు చెందిన ఓబిరెడ్డికు రూ.32వేలు, కూడేరు మండలం గొట్కూరుకు చెందిన సుజాతకు రూ.26వేలు, కలగల్లకు చెందిన శ్రీదేవికి రూ.50వేలు చెక్కులను అందించారు.

నేడు వజ్రకరూరులో 'జగనన్నకు చెబుదాం'

వజ్రకరూరు: 'జగనన్నకు చెబుదాం' మండల స్థాయి కార్యక్రమం బుధవారం వజ్రకరూరులో నిర్వహించనున్నట్లు కలెక్టర్ గౌతమి తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ జనార్దన వెంకటేశ్వర స్వామి కల్యాణమండపంలో ఉదయం 9.30 గంటల నుంచి 'జగనన్నకు చెబుదాం', 'స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు.

యువకుడి దుర్మరణం

రాయదుర్గంటౌన్: మల్లాపురం తండా మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి నవీన్‌కుమార్ (25) మృతిచెందాడు. పోలీసులు తెలిపిన మేరకు.. మండలంలోని 74 ఉడేగోళంకు చెందిన నాగరాజు కుమారుడు నవీన్‌కుమార్ తన భార్య లక్ష్మీని కర్ణాటకలోని గుడేకోట వద్దనున్న బొమ్మయ్యదొడ్డిలోని పుట్టింటిలో వదిలి మంగళవారం తిరిగి ఉడేగోళంకు బయల్దేరాడు. మల్లాపురం తండా వద్దనున్న మలుపులో బైక్ అదుపు తప్పి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో అతని తలకు తీవ్ర గాయమైంది. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు.

శైవక్షేత్రాల్లో కార్తీకపూజలు ప్రారంభం

రాయదుర్గంటౌన్: పవిత్రమైన కార్తీకమాసం వచ్చిందంటే శైవ క్షేత్రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటాయి. ఈ మాసంలో నిత్య ధూప దీప నైవేద్యాలతో మహాశివుడు విశేష పూలందకుంటాడు. మంగళవారం నుంచి పట్టణంలోని శివాలయాలతోపాటు ప్రముఖ ఆలయాల్లో కార్తీకమాసోత్సవ పూజలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. కార్తీక పూజలకు ఆలయాలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బొమ్మగుప్ప: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వ సభ్యసమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రామచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గం రూరల్: మండలంలోని వేపరాల, నాగిరెడ్డి పల్లి, ఆవులదట్ల గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు ఈనెల 17లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కొండయ్య మంగళవారం తెలిపారు.

ఇద్దరికి తీవ్రగాయాలు

బొమ్మగుప్ప: మండల పరిధిలోని గుండ్లపల్లి వద్ద హగిరి నదిపై నిర్మించిన వంతెనపై మంగళవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో మండల పరిధిలోని నరసాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు, ఆవులదట్ల గ్రామానికి చెందిన ధర్మానాయక్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని అనంతపురం తరలించారు.

వాహనాల వేలం

రాయదుర్గం రూరల్: కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలించిన కేసులో పట్టుబడిన వాహనాలను మంగళవారం వేలం వేసినట్లు అర్బన్ సీఐ లక్ష్మన్న తెలిపారు. పలు కేసుల్లో పట్టుబడిన 12 ద్విచక్ర వాహనాలు , ఒక కారు వేలం వేయగా రూ.53,900 ఆదాయం వచ్చిందన్నారు.

రాయదుర్గం నుంచి ఉమ్రాయాత్ర


ఉమ్రాయాత్రకు వెళ్తున్న వారిని సన్మానిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పట్టణం నుంచి ఉమ్రా యాత్ర (మక్కా, మదీన)కు దాదాపు 20 మందికిపైగా ముస్లింలు వెళ్తున్నారు. ఈ నెల 17, 19 తేదీల్లో బెంగళూరు నుంచి ఉమ్రయాత్రకు వెళ్లనున్నారు. యాత్రకు వెళుతున్న వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి గోల్డ్ ఇస్మాయిల్, మైనార్టీ విభాగం కార్యకర్త ఉస్మాన్ తదితరులను వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం సత్కరించారు. ముస్లింలు చేసే ఉమ్రాయాత్ర పవిత్రమైనదని, ఉమ్ర తీర్థ యాత్రతో పుణ్యఫలం లభిస్తుందన్నారు.

సంక్షిప్త సమాచారం

రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

రాయదుర్గం రూరల్: నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వర్షాభావ పరిస్థితులతో తీవ్ర కరువనెలకొందని, రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ధర్నా చేశారు.

డాక్టర్ హరినాథ్‌రెడ్డికి సన్మానం

విడపనకల్లు: ఉన్నత విద్యను అభ్యసించడానికి వెళ్తున్న మండల పరిధిలోని పెద్ద కొట్టాలపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ హరినాథ్‌రెడ్డికి తోటి వైద్య సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, శివకుమార్, అరుణ గంగాధర్,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

బొమ్మగుప్ప: మండల పరిధిలోని బొమ్మగుప్ప తండాలో దీపావళి పండుగను పురస్కరించుకుని శ్రీదుర్గాదేవి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు చేసిన లంబాడి నృత్యం అందరినీ అలరించింది.

గుండెపోటుతో యువకుడు మృతి

రాయదుర్గంటౌన్: మండలంలోని కెంచానపల్లికి చెందిన ఎర్రిస్వామి (30) గుండెపోటుతో మంగళవారం మృతిచెందాడు. ఎర్రిస్వామి రాయదుర్గానికి సోదరుడిని కలిసేందుకు వచ్చాడు. ఛాతీలో నొప్పిగా ఉండడంతో ఏరియా ఆస్పత్రికి వెళ్లాడు. ఎక్స్‌రే రూము ఎదుట ఉన్నపళంగా కుప్పకూలిపోయాడు. చికిత్స ప్రారంభించేలోపు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

కొడవలి కోసం గొడవ

కళ్యాణదుర్గం రూరల్: గోళ్లలో మంగళవారం కొడవలి కోసం గొడవ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు..గ్రామానికి చెందిన జ్యోతి, పరంధామ భార్యాభర్తలు. పరంధామ కొద్ది రోజుల క్రితం ఎర్రిస్వామి అనే వ్యక్తికి కొడవలి ఇచ్చాడు. తిరిగి పరంధామ భార్య ఎర్రిస్వామిని కొడవలి అడిగింది. ఎర్రిస్వామి తాను గతంలోనే కొడవలి ఇచ్చానని అన్నాడు. దీంతో మాటామాట పెరిగి ఒకరికొకరు కొట్టుకున్నారు. ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

